జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 18-12-2025 పేజీలు : 11

# సాయుధ మార్గం చివరి దశలోనా..?

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 17: భారత మావోయిస్ట్ ఉద్యమం 2025 నాటికి తన చరిత్రలోనే అత్యంత సంక్లిష్టమైన సంక్షోభ దశను ఎదుర్కొంటోంది. 1967 నక్సల్బరీ తిరుగుబాటుతో ప్రారంభమై, దశాబ్దాల పాటు "ప్రజా యుద్ధం" నినాదంతో కొనసాగిన ఈ సాయుధ ఉద్యమం, 2004లో భూx (మీుశీఅర్)గా రూపాంతరం చెందింది. అయితే 2024-2025 కాలంలో చోటుచేసుకున్న పరిణామాలు ఉద్యమాన్ని తీవ్ర క్షీణత దిశగా నెట్టినట్టు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

5 లో..





గోదావరిఖని , డిసెంబర్ 17(ప్రజా జ్యోతి): అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు జారీ చేశారు.అభివృద్ధి పనులపై కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు,యంత్రాలు,వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని,ప్రారంభించిన పని అంతరాయ లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షించాలని సూచించారు.

మిగతా 3లో...

## అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ




## మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు

# కన్నాలలో కాంగ్రెస్ ఘన విజయం

**గుండేటి రాజేష్ (నాగార్జున)కు ఘన సన్మానం**

**విజయోత్సవ ర్యాలీలో వెల్లువెత్తిన జనసందోహం**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15 :** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేసిన మల్కా రామస్వామి ఘన విజయం సాధించారు.ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కన్నాల గ్రామ కాంగ్రెస్ ఇన్చార్జి గుండేటి రాజేష్ ( నాగార్జున)ను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. మల్కా రామస్వామిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి ఎన్నిక పూర్తయ్యే వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ, ముఖ్య నాయకులను కలుస్తూ, అసంతృప్తులను బుజ్జగిస్తూ చాణక్య నీతితో వ్యూహాలు రచించి గెలుపు దిశగా నడిపించిన ఘనత గుండేటి రాజేష్‌కు దక్కిందని నాయకులు కొనియాడారు. పార్టీ అంటే సుప్రీమ్, పార్టీకి పని చేసే అభ్యర్థిని పార్టీ గుర్తిస్తుందనే నినాదంతో స్థానిక క్యాడర్‌లో ఉత్సాహం నింపారని, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మీ నరసయ్యను ఉపసంహరింపజేసి పార్టీ ఐక్యతను కాపాడారని తెలిపారు. కన్నాల గ్రామంలోనే తిష్ట వేసి, ప్రతి కదలికను పర్యవేక్షిస్తూ, చివరి వరకు పోరాడి అభ్యర్థిని గెలిపిస్తానని కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా కన్నాల గ్రామంలో ఘన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సర్పంచ్ మల్కా రామస్వామి, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, మాజీ సర్పంచ్ చంద్రకళ, సీనియర్ నాయకులు ఎండి. ఫయాజ్, బుర్ల నారాయణ, డాక్టర్ శ్వేత తిరుపతి, యువతతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించిన డీసీపీ

**సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తు భద్రత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 17 :** పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఎన్నికల పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును క్షుణ్ణంగా పర్యవేక్షించారు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్‌తో కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసి, ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. డీసీపీ రామ్ రెడ్డి ఎన్నికల సరళిపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను నిర్వహించవద్దని స్పష్టం చేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలగకుండా అందరూ సహకరించాలని సూచించారు.



# అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ**



**గోదావరిఖని , డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు జారీ చేశారు.అభివృద్ధి పనులపై కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు,యంత్రాలు,వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని,ప్రారంభించిన పని అంతరాయ%శీ% లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షించాలని సూచించారు.నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని,పూర్తి చేయని కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేయాలని,శ్రమ,మని,తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని విజ్ఞప్తి చేశాడు అన్నారు.ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎస్.ఇ గురువీర,ఇఇ పివి రామన్,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,డి ఇ,ఎఇ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 17:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగుతున్నట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఎలిగేడు మండలాల పరిధిలో పోత్కపల్లి, మడక, ఓదెల, కొలనూరు గ్రామాల్లో ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను డీసీపీ స్వయంగా సందర్శించి, పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఓటర్లు స్వేచ్ఛగా, భయంలేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీసీపీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తదితరులు డీసీపీ వెంట ఉన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ చర్యలు విజయవంతం చేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ**



**గోదావరిఖని , డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** జల సంచయ్-జల భాగీరథి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూగర్భ జలాల సంరక్షణా చర్యలు విజయవంతం చేయడంలో వార్డు అధికారులు సహకరించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ కోరారు.జల సంచయ్-జల భాగీరథి కార్యక్రమం పై వార్డు అధికారులకు,సహాయకులకు అవగాహన కల్పించారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణా నిర్మాణాలు,ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు.కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ స్థలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించడానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని,బోర్ వెల్స్ వద్ద నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు.2026 మార్చి 31లోపు పది వేల ఇంకుడు గుంతలు మొదటగా నిర్మించిన కార్పొరేషన్ కు రూ.2కోట్ల ప్రోత్సాహక నిధులు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రామగుండం ఈ నిధిని దక్కించుకునేందుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు.ఇంటింటా సర్వే నిర్వహించి కొత్తగా నిర్మించిన ఇంకుడు గుంతల వివరాలు సంబందిత పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,ఎ ఇ జమీల్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించిన మల్టీజోన్-ఐజి

**పంచాయతీ ఎన్నికల భద్రతపై సమీక్ష**

**పోలీస్ కమిషనర్ నూతన గృహ నిర్మాణ పనుల పరిశీలన**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 17:** మల్టీజోన్– ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. కమిషనరేట్‌కు చేరుకున్న ఐజీకి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్‌డ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని ఐజీ స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత మరియు సాధారణ పోలింగ్ కేంద్రాల భద్రత, ఫలితాల అనంతర పరిస్థితులు, కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ కోసం తీసుకుంటున్న ముందస్తు చర్యలపై ఐజీ, పోలీస్ కమిషనర్‌తో సమీక్ష నిర్వహించారు. శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, నేరాల నివారణకు ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఐజీ ఆదేశించారు. అలాగే పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించడంతో పాటు ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని, గ్రామాలను తరచుగా సందర్శించి సమాచార వ్యవస్థను, నిఘాను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అనంతరం కమిషనరేట్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న పోలీస్ కమిషనర్ నూతన నివాస గృహ నిర్మాణ పనులను ఐజీ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని, నిర్మాణ పనులు నాణ్యతతో పాటు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

# డ్యూటీతో పాటు మానవత్వం చాటిన రామగుండం పోలీసులు

**వృద్ధులకు అండగా నిలిచిన కమీషనరేట్ సిబ్బంది**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 17:** బుధవారంరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసులు తమ డ్యూటీతో పాటు మానవత్వాన్ని చాటుతూ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు నడవలేని పరిస్థితిని గమనించిన పోలీసులు వెంటనే స్పందించి వారికి సహాయం అందించారు.

అందుగులపేట పాఠశాల వద్ద ఏఎస్ఐ మల్లేష్, తుర్కపల్లి గ్రామంలో జె. విశ్వనాథ్, సిర్స గ్రామంలో స్పెషల్ పార్టీ కాన్స్టేబుల్ నీతిన్ వృద్ధులను వీల్‌చెయిర్, స్ట్రెచర్ లేదా భుజాలపై ఎక్కించి పోలింగ్ బూత్‌ల వరకు తీసుకెళ్లి వారి ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు. పోలీసుల ఈ మానవీయ చర్యను స్థానిక ప్రజలు హర్షిస్తూ అభినందించారు. డ్యూటీతో పాటు మానవత్వాన్ని పాటించడం ఎంతో ప్రశంసనీయం అని అధికారులు పేర్కొన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రతి పోలీస్ సిబ్బంది అంకితభావంతో కృషి చేస్తున్నారని తెలిపారు. సెల్యూట్ రామగుండం పోలీస్ కమిషనరేట్ అని పలువురు ప్రశంసించారు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) ,డిసెంబర్ 17:** ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు ఏవైనా ఘనవిజయం తప్పదని పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంటవిజయరమణారావు అన్నారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం ఎలిగేడు మండలం తన స్వగ్రామమైన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో తొలి రెండు విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని గుర్తు చేశారు. మూడవ విడతలో 91 గ్రామపంచాయతీలకు గాను 6 గ్రామాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 85 గ్రామపంచాయతీలు, 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విడతలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమై ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని, రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ పథకాలను అమలు చేశామని, మిగిలిన మూడు సంవత్సరాల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, అందుకే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలంతా తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన మహాత్మానగర్, చింతగుట్ట సర్పంచులు



**తిమ్మాపూర్ డిసెంబర్ 17 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, శంకరపట్నం మండలం చింతగుట్ట సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో విడుత పంచాయతీ ఎన్నికల్లో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నాల సంపత్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందారు. అయితే ఆయన రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో పని చేయాలని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బైరి చంద్రమౌళి,సమద్, అశోక్,తిరుపతి,దుర్గ ప్రసాద్, చంటి,దైవల శ్రీకాంత్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతకు ముప్పుగా 'శాంతి బిల్లు'

**పార్లమెంట్‌లో మండిపడ్డ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 17:** అణుశక్తి రంగాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'శాంతి బిల్లు' దేశ భద్రతతో పాటు ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో తీవ్రంగా విమర్శించారు. బిల్లుపై చర్చలో ఆయన మాట్లాడుతూ అణు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? సరఫరాదారులపై బాధ్యత తొలగించడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు. ఫ్రాన్స్, రష్యా, చైనా వంటి దేశాల్లో అణుశక్తి పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉందని గుర్తు చేస్తూ, భారత్‌లో ప్రైవేటీకరణ ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఈ బిల్లును పునఃపరిశీలించి ప్రైవేట్ సంస్థలు, సరఫరాదారులపై కఠిన బాధ్యతలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బండలింగంపల్లి సర్పంచ్ గా నాలుగోసారి విజయకేతన

**బాలరాజ్ నర్సాగౌడ్**



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన బాలరాజ్ నర్సాగౌడ్ గత నాలుగు పర్యాయాలు బండలింగంపల్లి గ్రామ సర్పంచిగా విజయకేతనం ఎగరవేశారు 1995 96 ప్రాంతంలో తల్లి బాలరాజ్ మల్లవ్వ %శ్రీ% సర్పంచ్ గా ఎన్నికయ్యారు. మూడుసార్లు అభ్యర్థిగా బాలరాజు నరసయ్య గౌడ్ ఎన్నికై బండ లింగంపల్లి ప్రజల బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉండే వ్యక్తిగా మంచి గుర్తింపు అభివృద్ధి పనుల్లో గ్రామాన్ని ముందుండే వ్యక్తిగా ఆయనకు పేరు ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు తెలియజేశారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఓదెల మండలంలో విషాద ఘటన**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 17:**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది. కొమిరే గ్రామానికి చెందిన శివాజీ (35) సిరిసిల్లా జిల్లా పోలీస్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన శివాజీ తన పొలంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. శివాజీ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాచర్ల తిమ్మాపూర్ సర్పంచిగా రెండోసారి ఎన్నిక




**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి ):**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా రెండోసారి అంద సుభాష్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు తన సమీప ప్రత్యర్థి అయిన మాజీ ఎంపీటీసీ వరదబాబుపై స్వల్ప ఆధిక్యతతో గెలుపొందారు.

# చిల్లపల్లి సర్పంచ్ సంతోష్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**మంథని, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని చిల్లపల్లి సర్పంచ్ గా గెలుపొందిన గోపు సంతోష్ యాదవ్ ను కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సంతోష్ సర్పంచ్ గా ఎన్నికవ్వడం గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లక్ష్మినారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించగా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగల సత్తన్న, అసరి కుమార్, ఎండి జాఫర్ పాషా, మాపోలు సత్య నారాయణ గౌడ్ లు పాల్గొన్నారు.

# కంచర్ల గ్రామ సర్పంచ్ గా సామల్ల దేవరాజు ఎంపిక



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బారాస అభ్యర్థి సామల్ల దేవరాజు జయకేతనం ఎగరవేశారు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో సామల్ల దేవరాజును విజయం కైవసం చేసుకుంది.

# రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ గా కొండ రమేష్ గౌడ్ గెలుపు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి ):** రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ గా భారస అభ్యర్థి కొండ రమేష్ గౌడ్ విజయకేతనం ఎగురావేశారు సమీప అభ్యర్థి రాజు పై విజయం సాధించారు.

# రాచర్ల గొల్లపెల్లి సర్పంచిగా కొండ రమేష్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల్లో ఓరహోరి పోరాటంలో కొండ రమేష్ గౌడ్ తమ సమీప అభ్యర్థి గుర్రాల రాజు రెడ్డి పైన గెలుపొందారు. గొల్లపల్లి గ్రామపంచాయతీ రిజర్వేషన్లు జనరల్ కావడంతో రాజకీయ ఉద్దండంగా పేరొందిన వారు పోటీలో ఉన్న వారి పైన గెలుపొందాడు .గతంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ముస్తాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా పనిచేసే ప్రజలకు సేవలందించారని ప్రజలు గుర్తు చేసుకున్నారు.

# సామ్మక్క సరళమ్మ జాతర సందర్భంగా వేములవాడ ఆలయం లలో భక్తులు రద్దీ



**వేములవాడ, డిసెంబర్, 17: ప్రజాజ్యోతి :** వేములవాడ రాజన్న అనుబంధ ఆలయం లలోఈరోజు మొక్కలు తీర్చుకొనుటకు, అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు, బీమన్న ఆలయం లో అర్చకస్వాములు, వేదపండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, రాజన్న కు ఇష్టం అయిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు అభిషేకములు కార్యక్రమం లు జరిపించుకొన్నారు..బద్దిపోచమ్మఅమ్మవారికిబోనాలు,కోడిమొక్కు ఒడి బియ్యం కల్లుశాఖ, మొక్కలు అన్ని తీర్చుకొన్నారు,ఆలయ అధికారులు భక్తులు సౌకర్యం కొరకు, కోడెమొక్కు, ఉషితదర్శం, 100రూపాయలు దర్శనం 300రూపాయలుఅతిశ్ఘ్ర దర్శనం కోసం క్యూలైన్లుఅధికారులు ఏర్పాటుచేశారు దర్శనం క్యూలైన్ వద్ద అవసరం ఆగుచోట వాష్ రూమ్ ల సదుపాయాలు ఏర్పాటు చేశారు %జూ% రమాదేవి అధికారులు పలుసూచనలుచేశారు

# మాజీ ఎమ్మెల్యే ఆరోపణల పై బహిరంగ చర్చకు సిద్ధం

**అభివృద్ధి పై కలిసి పని చేయాలి**

**టి పిసిసి కార్యదర్శి పెద్దల్లి,బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల**




**గోదావరిఖని , డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని పి సీసీ కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్,ఆ పార్టీ బీసీ సెల్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ సవాల్ విసిరారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండేళ్ల పాలనలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధార,అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా చందర్ 5ఏళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. చేతగాని మాజీ ఎమ్మెల్యే ఏమీ చేయకుండా రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిపై లేని పోని ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. రెండేళ్లలో ఎమ్మెల్యే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,లక్ష్మీ నగర్ వ్యాపార కేంద్రాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,చేపట్టిన సిసి రోడ్లు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చందర్ తన వైఖరి మార్చుకోవాలని,ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యేకు సహాయ,సహకారాలు,తగిన సూచనలు అందించాలని,లేనిపక్షంలో ప్రజల తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు ముస్తాఫా,నాయినిఓదెలు,బొమ్మకరాజేష్,దూళికట్టసతీష్,సదానందం,సింహాచలం,స్వప్న పాల్గొన్నారు.

# సాయుధ మార్గం చివరి దశలోనా...

## భారత మావోయిస్ట్ ఉద్యమం - సంక్షోభ మలుపులో 2025

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 17:**

భారత మావోయిస్ట్ ఉద్యమం 2025 నాటికి తన చరిత్రలోనే అత్యంత సంక్లిష్టమైన సంక్షోభ దశను ఎదుర్కొంటోంది. 1967 నక్సల్బరీ తిరుగుబాటుతో ప్రారంభమై, దశాబ్దాల పాటు "ప్రజా యుద్ధం" నినాదంతో కొనసాగిన ఈ సాయుధ ఉద్యమం, 2004లో **CPI (Maoist)**గా రూపాంతరం చెందింది. అయితే 2024–2025 కాలంలో చోటుచేసుకున్న పరిణామాలు ఉద్యమాన్ని తీవ్ర క్షీణత దిశగా నెట్టినట్టు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**నాయకత్వ నష్టాలు - ఉద్యమానికి తీరని లోటు:**

2025 మే నెలలో జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు (బసవరాజు) ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం ఉద్యమానికి భారీ దెబ్బగా మారింది. మల్లోజుల వేణుగోపాల్ (సోను), తక్కళ్లపల్లి వాసుదేవరావు (రూపేష్), మద్వి హిడ్మా వంటి కీలక నేతల మరణాలు, సరెండర్లు ఉద్యమంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి క్యాడర్‌లో అయోమయం పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు.

**సరెండర్ల వెల్లువ - తగ్గుతున్న హింస:**

2025లో చత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో వేలాదిగా మావోయిస్టులు సరెండర్ కావడం ఉద్యమ బలహీనతకు నిదర్శనంగా మారింది. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు సరెండర్లకు ప్రోత్సాహకంగా మారుతున్నాయి. గత దశాబ్దంతో పోలిస్తే మావోయిస్టు హింస సగానికి తగ్గినట్లు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఉద్యమం దేశంలోని కొన్ని అడవులు, దుర్గమ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది.

**ప్రపంచ అనుభవాల పాఠాలు:**

చైనా, పెరూ, నేపాల్, ఫిలిప్పీన్స్ వంటి దేశాల మావోయిస్టు లేదా సాయుధ ఉద్యమాల అనుభవాలు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి – సాయుధ పోరాటం ప్రారంభంలో బలం ఇస్తుంది గానీ దీర్ఘకాలంలో రాష్ట్ర శక్తి, మారిన ఆర్థిక–సామాజిక పరిస్థితుల ముందు నిలబడలేక క్షీణిస్తుంది. నేపాల్‌లో మావోయిస్టులు శాంతి ఒప్పందం ద్వారా ప్రజాస్వామ్య రాజకీయాల్లోకి వచ్చి అధికారానికి చేరడం ఒక ప్రత్యామ్నాయ మార్గంగా నిలిచింది.

**అంతర్గత లోపాలే ప్రధాన కారణమా:**

ఇటీవల సరెండర్ చేసిన పూర్వ మావోయిస్టులు విడుదల చేసిన లేఖల్లో ఉద్యమంలో సెక్టేరియనిజం, అతి మిలిటరీకరణ, ప్రజల నుంచి దూరం కావడం వంటి లోపాలను?ంచారు. మరోవైపు, మేధావుల విమర్శలపై పరస్పర ఆరోపణలు సాగుతున్నాయి. అయితే ఉద్యమ ఓటమికి ఒకరిపై ఒకరు నిందలు నెట్టడం కంటే, వాస్తవిక ఆత్మవిమర్శ అవసరమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**భవిష్యత్ దారి ఏది:**

సాయుధ మార్గాన్ని విడిచి, నేపాల్ తరహాలో శాంతియుత, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య పోరాటాలను స్వీకరించడమే మిగిలిన మార్గమని పలువురు సూచిస్తున్నారు. గిరిజన హక్కులు, భూ సంస్కరణలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చట్టబద్ధ ఉద్యమాల ద్వారానే ప్రజల మద్దతు సమీకరించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మావోయిస్ట్ ఉద్యమం ముగిసినా, సామాజిక అసమానతలు మిగిలే అవకాశముంది. వాటికి పరిష్కారంగా డెమోక్రటిక్ లెఫ్ట్ ఉద్యమాలు బలపడాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఏ ఉద్యమమైనా చివరకు సాధారణ ప్రజల బాగోగులే కేంద్రబిందువుగా ఉండాలని ఈ సంక్షోభ దశ మరోసారి గుర్తు చేస్తోంది.

**ఉమామహేశ్వరరావు**

**పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు**

# ప్రశాంతంగా ముగిసిన బుగ్గారం మండల పంచాయతీ ఎన్నికలు

**- 10 సర్పంచ్, 96 వార్డు స్థానాలకు పోలింగ్- మండలంలో 77.80 శాతం ఓటింగ్ నమోదు**

**- అత్యధికంగా గంగాపూర్‌లో 84.04 శాతం పోలింగ్**

**-పోలింగ్ సరళిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్**



**బుగ్గారం, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో బుధవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ అత్యంత ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని మొత్తం 10 సర్పంచ్ స్థానాలకు, 96 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా, ఓటర్లు ఉత్సాహంగాపాల్గొనితమఓటుహక్కునువినియోగించుకున్నారు. **పోలింగ్ వివరాలు:**మండల వ్యాప్తంగా మొత్తం 17,347 మంది ఓటర్లకు గాను, 13,496 మంది తమ ఓటు వేశారు. దీంతో మండలంలో సగటున 77.80 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోనే అత్యధికంగా గంగాపూర్ గ్రామంలో 84.04 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఉదయం నుండే ఓటర్లు బారులు తీరగా, వృద్ధులు, యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. **అధికారుల పర్యవేక్షణ:**బుగ్గారం మండల కేంద్రంలో పోలింగ్ సరళిని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం జరుగుతుందో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈ పర్యవేక్షణలో అడిషనల్ కలెక్టర్ వెంట తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో సుమంత్, రిటర్నింగ్ అధికారులు, జీపీఓలు మరియు ఇతర సిబ్బంది ఉన్నారు.



# ఆపదలో ఉన్న పేద కుటుంబానికి 'మిత్ర సోసైటి'



**మేడిపల్లి డిసెంబర్ 17: (ప్రజా జ్యోతి):** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని మన్నెగూడెం గ్రామానికి చెందిన మిత్ర సోసైటీ (పద్మశాలి యూత్) మరోసారి నిరూపించుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క లక్ష్మి, ఆమె భర్త ప్రసాద్ ది అత్యంత పేద కుటుంబం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబంలో, గత కొన్ని నెలల క్రితం లక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స కోసం భారీగా ఖర్చు అవుతుండటంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న మిత్ర సోసైటీ సభ్యులు తక్షణమే స్పందించారు. మంగళవారం (డిసెంబర్ 16న) బాధితురాలి నివాసానికి వెళ్లి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ?10,000 (పది వేల రూపాయలు) నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సోసైటీ సభ్యులు మాట్లాడుతూ.. పేదరికం వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో తమ వంతుగా ఈ చిన్న సాయం చేశామని తెలిపారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సభ్యులు హన్మాండ్ల నారాయణ, కటకం శ్రీనివాస్, దాసరి పరంధామ్, గౌరీ భూమయ్య, ఆడెపు రాము, కటకం భూమయ్య, గోనె మురళీధర్, కైరంకొండ రాజగంగాధర్, కైరంకొండ మధు, వడ్లకొండ గంగాధర్, కటకం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం

**-జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్ .మధు కుమార్**



**జగిత్యాల టౌన్,డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లను డైరీ క్యాలెండర్ మెమోంటో పిలుపు పత్రికలు అందించి ఘనంగా జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు కుమార్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎ.టి.వో మధుకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల ను అభినందించారు. టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ ఆయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫిట్మెంట్ తో పీఆర్సీ మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులువేల్ములప్రకాష్ రావ్, యండి.యాకూబ్ ఆర్గనైజింగ్‌కార్యదర్శిబొబ్బటికరుణ,కట్టగంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్ ,సయ్యద్ యూసుఫ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన



**మానకొండూర్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మానకొండూరు మండలం కొండపల్క ల గ్రామంలో బాల్య వివాహ ముక్త భారత్ అభియాన్ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం జండా స్పెషలిస్ట్ శైలజ, కవిత పాల్గొని బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, బాలికల విద్య యొక్క ప్రాధాన్యతపై వివరించారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తాయో ఉదాహరణలతో వివరించి, సమాజంలో ప్రతి ఒక్కరుదీనినినిర్మూలించేందుకుబాధ్యతవహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహాలు అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల గౌరవంపై దాడి

**- నితీశ్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- జమాత్ ఇస్లామీ హింద్ కోరుట్ల మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన**

**కోరుట్ల, డిసెంబర్ 17 ప్రజాజ్యోతి:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళల పట్ల ప్రదర్శించిన అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ జమాత్ ఇస్లామీ హింద్ కోరుట్ల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని మహిళల హక్కులు, గౌరవం కోసం గళమెత్తారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రాజ్ మహ్మద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జమాత్ ఇస్లామీ హింద్ కోరుట్ల శాఖ సహాయ నాజిమ అజ్మా మాట్లాడుతూ, ఒక ప్రజా సభలో ముస్లిం హిజాబ్ ధరించిన డాక్టర్ పై నితీశ్ కుమార్ చేసిన ప్రవర్తన అత్యంత దారుణమని విమర్శించారు. హిజాబ్‌ను లాగడం ద్వారా ఆయన తన మానసిక వికృతిని ప్రదర్శించారని ఆరోపించారు. ఈ ఘటన మతభేదం లేకుండా దేశంలోని ప్రతి మహిళ గౌరవానికి జరిగిన అవమానమని ఆమె స్పష్టం చేశారుభారత రాజ్యాంగం మహిళలకు హిజాబ్ ధరించే పూర్తి హక్కును కల్పిస్తుందని, ఆ హక్కును ఏ రాజకీయ నాయకుడూ లాక్కోలేడని అజ్మాఅన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం దేశానికి తలవంపుగా మారిందని, ఇది మహిళల హక్కులపై, ముఖ్యంగా ముస్లిం మహిళల స్వేచ్ఛపై నేరుగా చేసిన దాడిగా పేర్కొన్నారు. మహిళల సాధికారత, స్వేచ్ఛ గురించి మాట్లాడే ప్రభుత్వాల పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత విచారకరమని ఆమె అన్నారు. నితీశ్ కుమార్ దేశ మహిళలందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పే వరకు దేశవ్యాప్తంగా మహిళా సంఘాల ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలోఇలియాస్ అహ్మద్ ఖాన్,మహమ్మద్ నసీరుద్దీన్ ముజీబ్, అబ్దుల్ బారీ, మహమ్మద్ చాంద్ పాషా,ముహమ్మద్ వసీమ్, మహమ్మద్ నయీమ్,అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం,నజీబుద్దీన్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



## వార్డులో వీధిదీపాల ఏర్పాటు



**కథలాపూర్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):** కథలాపూర్ 3వార్డులో వార్డు సభ్యుడు సయ్యద్ ఖజాబీ హుస్సేన్ వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. వార్డులోని వీధుల్లో దాదాపు 35 ఎస్ఈడీ దీపాలను సొంత ఖర్చులతో వేయించారు. వీటి ఏర్పాటుతో రాత్రి వేళల్లో ఇబ్బందులు తొలగడంతో స్థానికులు, వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కల్లెడ రాజశేఖర్, అశోక్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య మురికి నీరు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది



**జగిత్యాల టౌన్,డిసెంబర్ 17,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు 1వ వార్డు సీతారాం నగర్ లో జనావాసాల మధ్య మురుగునీరు ప్రవేశించడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ, పిల్లలు రోగాల పాలవుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.మురికి కాలువలు నిర్మించకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లమీద పారుతూ నీరు ఎక్కువైన కొద్దీ ఇళ్లలోకి కూడా వస్తుందని ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు.నగర అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని పాలకులు చెప్పుకుంటున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. అనేక పట్టణాలు, కాలనీల్లో జనావాసాల మధ్య మురికి నీరు నిలిచిపోయి ప్రజల జీవితాలను నరకప్రాయంగా మారుస్తోంది. ఈ సమస్యపై మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్న ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,సిబ్బంది స్పందించి మురుగు కాలువలు నిర్మించి మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లమీద పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్యను సన్మానించిన గౌడ సంఘం సభ్యులు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి:** జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్యను బుధవారం రోజున గౌడ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభ అభినందనలు తెలిపారు.జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి జగిత్యాల గౌడ సంఘం ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డిసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ గౌడ సంఘం వారు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా మీకు నా సహాయ సహకారాలను అందిస్తాను అలాగే అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుంటానని అన్నారు.ఈ



కార్యక్రమం లో మాజీ కౌన్సిర్ కౌన్సిలర్ నాగుల కిషన్, గొల్లపల్లి శ్రీకాంత్, నాగుల శ్యామ్ సుందర్, సల్లూరి రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి సర్పంచ్‌గా తొగిటి సత్తవ్వ విజయం - స్వర్ణకార సంఘం హర్షం

**బీర్ పూర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వర్ణకార ముద్దుబిడ్డ తొగిటి సత్తవ్వ ఘన విజయం సాధించడం పట్ల స్వర్ణకార సామాజిక వర్గంలో సంతోషం వెల్లువెత్తుతోంది. ఆమె విజయాన్ని పురస్కరించుకుని బీర్‌పూర్ మండల స్వర్ణకార సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.తమ సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నిక కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. సత్తవ్వ నాయకత్వంలో కండ్లపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తోగిటి సురేందర్,



విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు తొగిటి శ్రీను, ఉపాధ్యక్షుడు ఎలేశ్వరం సత్తన్న, శ్రీ రాముల మురళి, శ్రీ రాముల లక్ష్మీనారయణ,ఏలేశ్వరం రవి, గుగ్గిళ్ళ సత్యనారాయణ,బెజ్జారపు గంగ చారి, ఏలేశ్వరం చారి,తోగేటి నాగభూషణం, వడ్లూరి రవి, సభ్యులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

**-ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చే ఆలోచన ఉపసంహరించుకోవాలి.**

**-మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిని నిలువరించేందుకు, పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం.నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం.విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీ ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. సోనియా గాంధీ ఆలోచన, మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం రూపొందించారు. స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మ గాంధీ స్మరించుకోవడం అందరి బాధ్యత. రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టారు.హరిత హారం గుంతలు తీయడం, వైకుంఠ ధామాలు,రైతు వేదికలు,డంపింగ్ యార్డులు,పాఠశాలల్లో టాయిలెట్స్ అంగన్వాడీ భవనల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణాలు అన్ని ఉపాధి హామీ పథకం నిధులే ఆధారం.ఉపాధి హామీ పథకం దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.గతంలో 100 రోజులు పని దినాలు కల్పించారు. ప్రస్తుతం 125 దినాలు గా పెంచటం పై హర్షం ప్రకటిస్తున్నాం.గతంలో వ్యవసాయ రంగానికి కూడా ఉపాధి హామీ అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశాను.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయడంతో కులీలకు పని లభించడంతో పాటు, రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి హామీ పథకానికి మార్పులు చేసి, అమలు చేయాలి.దేశ స్వాతంత్ర్యం కోసం మార్గదర్శనం చేసిన మహెూన్నతుడు మహాత్మ గాంధీ. ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చాలనే ప్రతిపాదన సరికాదు అని అన్నారు.

# గోసాల యజమాని కి సిరిసిల్ల మిత్రమండలి (ఆర్యవైశ్య) సంఘసభ్యులు తౌడు వితరణ

**కొనరావుపేట.డిసెంబర్.17(ప్రజా జ్యోతి):** కార్తీక మాసంలో అగ్రహారంలో సిరిసిల్ల మిత్రమండలి ఆర్యవైశ్య గ్రూపు సభ్యులు కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో భాగంగా గోపూజ తులసి పూజ పారాయణం కార్యక్రమంలో కొనరావుపేట. మండలం ధర్మారం గ్రామనికి చెందిన గోషాల యజమాని తాళ్లపల్లి పాపయ్య తన ఆవులను పంపించి సేవలందించారు అట్టి గోవులకు సిరిసిల్ల మిత్రమండలి గ్రూప్ సభ్యులు కొత్త రమేష్ చేపూరి అశోక్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా సేవలు అందిస్తున్న సిద్ధంశెట్టి శ్రీనివాస్ గోసాల యజమానికి మూడు వేల



విలువగల ఒక క్వింటాల్ తౌడును వితరణ చేశారు.

# మీరు ఇతర పార్టీల ఎంఎల్ఏలను చేర్చుకొన్నారుగా, వేములవాడ ప్రభుత్వవిప్

**వేములవాడ :డిసెంబర్,17,ప్రజాజ్యోతి,** తెలంగాణ లో పిరాయింప్ కేసు లో స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నట్లు వేములవాడ %ఎశ్రీఖ% ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ తెలిపారు, పిరయింప్ లపై నాయకులు మాట్లాడటం విడ్డురం గా ఉందన్నారు, గతం లో మీరు ఇతర పార్టీల లను చేర్చుకొని తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి లకు మంత్రి పదవులు ఇవ్వలేదా, ఆరోజు లేని నీతి నియమాలు ఇప్పుడే కనిపిస్తున్నాయా స్పీకర్ నిర్ణయం కట్టుబడి అందరు ఉండాలి స్పీకర్ ఏకపక్షముగా నిర్ణయం తీసుకోలేదు రాజ్యాంగం ప్రకారం నిర్ణయం తీసుకున్నారు. తీర్పు మీకు నచ్చకపోతే వారు




కోర్టు కు వెళ్ళవచ్చు అని వాక్యాణించారు

# అయ్యప్ప స్వామి దేవాలయంలోఐదుగురు దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవం

## సిల్వర్ జూబ్లీ వేడుకలు

**నర్సంపేటడిసెంబర్ 17( ప్రజా జ్యోతి):**
**నర్సంపేట 17** డిసెంబర్ 2025 బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం లో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ గుప్తాఆధ్వర్యంలో ఆలయంలో ప్రతిష్టాపించిన దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 25వ మండల పూజ మహోత్సవ భాగంలో రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం అర్చకులు అప్పల మురళీకృష్ణ శర్మ, శ్రీ వర్ఝుల ఆదిత్య శర్మ, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు కూడా రామకృష్ణ శర్మ, పవన్ శర్మ,హరీష్ శర్మ, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు ఆరుట్ల రామాచార్యులు శ్రీధరాచార్యులు శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు శ్రీ సముద్రాల సుదర్శన చార్యులు హర్షాచార్యులు నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఊకల్, శ్రీ సువర్చలాదేవి సహిత ఆంజనేయస్వామి కళ్యాణము అర్చకులు శ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ అవధాని లచే కళ్యాణ మహోత్సవాలు భక్తులు పల్లకీలలో దేవత మూర్తులను సేవ చేయడం జరిగింది. ఇంతవరకు ఒక్క వేదికపై ఐదుగురు దేవతామూర్తులకళ్యాణమహోత్సవంచేయడంమొట్టమొదటిసారి గా భావిస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం



వెళ్లిబుచ్చారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్త, దేవాలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారం చంద్రశేఖర్ శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల వీరలింగం, వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సదానందం, మాలే రాజేష్ చింతల నిరంజన్ దుబ్బ రమేష్ చిలువేరు వెంకటరాజ్యం బండారుపల్లి చెంచారావు మిడిదొడ్డి బాబురావు పెన్నా రామనందం అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెళ్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదాపూర్ రవీందర్ ఇరుకు కోటేశ్వరరావు, అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెళ్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు

# వాగులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి



**ప్రజాజ్యోతి, రేగొండ నవంబర్ 17 :** రేగొండ మండలం, కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల అనూష ,వయసు 26 సంవత్సరాలు, అను ఫిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రోజు ఒక విషాదకర ఘటన చోటు



చేసుకుంది. ఫిర్యాదురాలి భర్త మునిగాల రాజు, తండ్రి పేరు నరసయ్య, కులం ముదిరాజు,వయసు: 30 సంవత్సరాలు వృత్తి: కుల వృత్తి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.తమ కులవృత్తిలో భాగంగా ఈ రోజు మునిగాల రాజు చేపలు పట్టేందుకు వెళ్లి, ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని చలివాగు వద్ద నెటిలో మునిగి మృతి చెందినట్లు ఫిర్యాదురాలు మునిగాల అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగొండ ఎస్సై శ్రీ కె. రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నాడు ఎంపీటీసీ నేడు బొప్పాపూర్ సర్పంచిగా ఇల్లందుల గీతాంజలి

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల




కేంద్రంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి రామ భీమేష్ పైన గెలుపొందారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బొప్పాపూర్ ఎంపీటీసీ బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలపొందిపి రిజర్వేషన్ సమీకరణలో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్ష పదవిని కోల్పోయారు. నేడు బొప్పాపూర్ గ్రామ సర్పంచ్గా తన సమీప అభ్యర్థి రామా కవితా భీమేష్ పైన గెలుపొందారు ..

# మున్సిపల్ ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా

## మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

**నర్సంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**నర్సంపేట ఒకటో వార్డు ప్రజలు గత వారం రోజుల నుండి నల్ల రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని.మిషన్ భగీరథ నల్ల నీళ్లు రెండు రోజుల నుంచి పలుచోట్ల లీకేజీలు ఉండడంతో కొన్ని ఇళ్లల్లోకి నీళ్లు రాకపోవడంతో మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా ట్యాంకర్లు పంపించి ఇళ్లల్లోకి నీళు రాని వారికి నీళ్ళు అందించే విధంగా చేయాలని కోరినారు.ఈ సందర్భంగా ఉదయం మున్సిపల్ నుండి ట్యాంకర్లు పంపించగా దగ్గరుండి ప్రతి ఇంటికి ట్యాంక్ తీసుకెళ్లి నీళ్లు అందించిన మాజీ కౌన్సిలర్..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయో అతి త్వరలోనే మరమతులు చేయాలని 1వ వార్డు ప్రజలందరికీ నీళ్ల అందించాలని అన్నారు.1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ కనెక్షన్ లేని ఇళ్లల్లోకి కొత్త కనెక్షన్లు ఇవ్వాలని తెలియజేసినారు.గత సంవత్సర కాలం నుండి 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉన్నాయని.. నేను ఎన్నోసార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. కొంతవరకు ఆనాడు ఉన్న ఏఈ మరమతులు చేయించడం జరిగింది.మిగతా లీకేజీలు ఇప్పటివరకు ముట్టుకోకుండా అలాగే గాలికి వదిలేయడం జరిగింది.పలుమార్లు ప్రస్తుత మున్సిపల్ ఏఈ అసిస్టెంట్ ఏఈ లకు కూడా పైప్ లైన్ లీకేజీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. ఆయన వారు ఎలాంటి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.మున్సిపల్ అసిస్టెంట్ ఏఈ మాట్లాడుతూ నల్ల నీరు అలాగే వస్తుంది పైనుండే వస్తలేవు.. మీరెవరు మమ్మల్ని అడిగేందుకు వారి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు అని తెలిపారు..ఒక స్థానిక మాజీ కౌన్సిలర్ గా ప్రజల తరఫున మాట్లాడి పోరాడే హక్కు నాకు ఉంటది అని.. సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా అధికారులను నిలదీసి అడుగుతా అని అన్నారు.. ఒక ప్రజా ప్రతినిధికే కాదు ప్రతి ఒక్క పౌరుడికి ప్రజల తరఫున పోట్లాడి హక్కు ఉంటది అని తెలియజేశారు..ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని మరమ్మతులు చేయించి వార్డు ప్రజలందరికీ నల్ల నీళ్లు అందించాలని కోరారు.. లేని యెడల బిందెలు పట్టుకొని 1వ వార్డు మహిళా అక్క చెల్లెల తో కలిసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేసిన

## అరూరి రమేష్.

**వర్ధన్నపేట, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**



ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆడెపు స్రవంతి-దయాకర్ సర్పంచ్ గా మరియు వార్డ్ మెంబర్లు బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సందర్భంగా వారికిమరియు హాసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి తాళ్లపెల్లి కుమారస్వామి సర్పంచ్ గా బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సందర్భంగా వారికివర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపేల్లి రాజు మరియు వార్డ్ మెంబెర్స్ ను బిజెపి, బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్.